RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంపుటి - 01 సంచిక - 275 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శనివారం 8 జూన్ 2024




## జగన్ కు సోనియా గాంధీ ఫోన్..
## వైసీపీ వ్యూహం ఇదేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్07:వైసీపీ అధినేత జగన్ ను ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సంప్రదించారా..? ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని జగన్ ను ఆమె అభ్యర్థించారా..?అనే అంశంపై ఏపీ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.సెంట్రల్ లో ఈసారి ఏ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ రాకపోవడంతో ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా ఎన్డీయే కూటమిలో కింగ్ మేకర్ లుగా మారిన టీడీపీ, జేడీయూలను కాంగ్రెస్ అగ్రనేతలు సంప్రదించారని ఈ క్రమంలోనే ఏపీలో నాలుగు సీట్లను గెలుచుకున్న వైసీపీని కూడా కాంగ్రెస్ సంప్రదించినట్లుగా ప్రచారం జరుగుతోంది.సోనియా గాంధీ స్వయంగా జగన్ కు ఫోన్ చేశారని, ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారనే టాక్ నడుస్తోంది. అందుకు జగన్ సున్నితంగా తిరస్కరించారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలోని ఎన్డీయే కూటమికి జగన్ వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎలాంటి చిక్కులు ఎదుర్కొంటారో ఆయనకు తెలియనిది కాదు. అందుకే భవిష్యత్ రాజకీయాల దృష్ట్యా ఈ ప్రతిపాదనను జగన్ తిరస్కరించారని అంటున్నారు.అయితే, కేవలం నాలుగు సీట్లను మాత్రమే గెలుచుకున్న జగన్ ను సోనియా గాంధీ సంప్రదించే అవకాశం ఉందా..? అదే సమయంలో జగన్ ను పార్టీ పెద్దలు సంప్రదిస్తే షర్మిల ఊరుకునేవారా..? అంటే రాజకీయాల్లో ఇలాంటి వాటిని కొట్టిపారేయలేం కానీ, షర్మిలను సంప్రదించకుండా జగన్ ను కాంగ్రెస్ నేతలు సంప్రదించే అవకాశం ఎంతమాత్రం లేదు.జగన్ ను సోనియా గాంధీ సంప్రదించారని జరుగుతోన్న ప్రచారమే నిజమైతే షర్మిల నుంచి ఏదో ఒక రియాక్షన్ వచ్చి ఉండేదని%ౌ%ప్రస్తుతం ఆలాంటిదేమీ లేకపోవడంతో ఈ ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ప్రచారాన్ని వైసీపీ నేతలే కావాలని ఉద్దేశ పూర్వకంగా ప్రచారం చేస్తున్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కేంద్రంలో కింగ్ మేకర్ గా టీడీపీ మారడంతో జగన్ తో కాంగ్రెస్ సంప్రదింపుల అంశాన్ని తెరమీదకు తీసుకొస్తే%ౌ%బీజేపీ పెద్దలు జగన్ కు కూడా ప్రాధాన్యత ఇస్తారనే వ్యూహంలో భాగంగా ఈ ప్రచారం మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది.

## ఉపాధ్యాయుల బదిలీలో అక్రమాలు..?
# బొత్స మెడకు ఉచ్చు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 07: ఆంధ్రప్రదేశ్ లో ఉపాధ్యాయుల బదిలీలపై గత వైసీపీ ప్రభుత్వం ముందు ఇచ్చిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ నిలిపివేసింది. ఎన్నికల ముందు అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖలోని కొందరు అధికారులు ఉపాధ్యాయుల నుంచి భారీగా డబ్బులు దండుకొని రాత్రికిరాత్రి బదిలీలు చేశారు.ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో టీచర్ల బదిలీలకు బ్రేక్? పడింది. దీంతో ప్రభుత్వ టీచర్ల బదిలీల్లో భారీగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో వీటిని తాత్కాలికంగా నిలిపివేస్తూ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

గత వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన బొత్స సత్యనారాయణకు డబ్బులిచ్చినా బదిలీలు కాలేదంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులు వాపోతున్నారు. బదిలీల సిఫార్సు నిలిపివేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలివ్వడంతో ఉపాధ్యాయులు దిక్కుతోచక, ఇచ్చిన డబ్బులు తిరిగిరావని ఆందోళనలో పడ్డారు. దీనిపై కూటమి ప్రభుత్వం లోతుగా విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగుచూసే అవకాశముందని ఉపాధ్యాయులు ఆరోపించారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు కోట్ల రూపాయలు దండుకొని మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖలోని కొందరు అధికారులు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు కూటమి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. వైఎస్సార్సీపీ మంత్రులు, అదే పార్టీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ కిందిస్థాయి నాయకుల సిఫార్సులతో వచ్చిన ఉపాధ్యాయుల నుంచి భారీగా డబ్బులు దండుకొన్న మంత్రి బోత్స సత్యనారాయణ, ఆయన పేషీలో పనిచేసే పీఏ, పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్,



సచివాలయంలో పనిచేసే కొందరు అధికారులు కలిసి ఎన్నికల ముందు రాత్రికి రాత్రి గుట్టుచప్పుడు కాకుండా టీచర్ల బదిలీలు చేశారు.

వీటిపై అప్పట్లోనే చాలా మంది టీచర్లు ఆరోపణలు చేశారు. బదిలీల ప్రక్రియ నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖలోని కీలక అధికారి సహకారం అందించారని ఆరోపణలు ఉన్నాయి. విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు చేయడంతో ఆ సంవత్సరం ముగింపు రోజున పాత పాఠశాలలో రిలీవ్ అయి కొత్త పాఠశాలల్లో చేరాలని మొదట అధికారులు ఆదేశాలిచ్చారు. ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో కోడ్ ముగిసిన తర్వాత కొత్త పాఠశాలల్లో చేరాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. ఎన్నికల కోడ్ గురువారంతో ముగిసిపోయింది.

ఇప్పుడు ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో చేరే అంశం వెలుగులోకి వచ్చింది. ఈ బదిలీల్లో భారీగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నందున వీటిని తాత్కాలికంగా నిలిపివేస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అప్పటి వైసీపీ ప్రబుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 వేల మంది వరకు ఉపాధ్యాయులు బదిలీల కోసం డబ్బులు చెల్లించినట్లు ప్రచారం సాగుతోంది.


ఇందులో 14,500 మందికి మాత్రమే బదిలీలు చేశారు. వీరిలోనూ కొందరికి పోస్టులు లేకుండా పోయాయి. డబ్బులు ఇచ్చినా బదిలీలు కాని కొందరు ఉపాధ్యాయులు శుక్రవారం విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ సమీపంలో సమావేశం నిర్వహించి ఆందోళనకు దిగాలని నిర్ణయించారు. ఉపాధ్యాయులు ఆందోళనకు దిగడంతో ఇప్పటికే ఇంటికి వెళ్లిపోయిన మంత్రి బోత్స సత్యానారాయణ సైలెంట్ గా ఉండిపోయారని తెలిసింది అయితే విద్యాశాఖలో భారీగా డబ్బులు వసూలు చేసిన అధికారులకు ఫ్యాంట్లు తడిచిపోతా ఉన్నాయని సమాచారం.

రాజకీయ సిఫార్సు బదిలీలకు ఒక్కో ఉపాధ్యాయుడు రూ 3 లక్షల నుంచి రూ 6 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టారని తెలిసింది. వివిధ కారణాలతో వాళ్లు నివాసం ఉంటున్న పట్టణాలు, నగరాల సమీపంలోకి వచ్చేందుకు ఉపాధ్యాయులు ఈ బదిలీలను ఆశ్రయించారు. మంత్రి బోత్సా సత్యనారాయణ, ఆయన పేషీలోని పీఏ, కొందరు విద్యాశాఖ అధికారులు కలిసి దాదాపు రూ. 40 కోట్లకు పైగా బదిలీలు చేస్తామని ఉపాధ్యాయుల నుండి దండుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. బదిలీలు నిలిచిపోవడంతో ఇచ్చిన డబ్బులు కూడా తిరిగిరావని బాధిత టీచర్లు ఆందోళనకు దిగారు.

## జనసేన అధినేతకు మాజీ మంత్రి బాలినేని రిక్వెస్ట్.!

ఆంధ్ర ప్రగతి ఒంగోలు జూన్ 07:

మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ఓ విజ్ఞప్తి చేశారు. ఒంగోలులో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని వీటిపై స్పందించాలంటూ రిక్వస్ట్ చేశారు. 25ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదని కానీ నేడు అందుకు భిన్నంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి అని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరోవైపు అఖండ విజయం సాధించిన జనసేనాని పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు



తెలియజేశారు. హింసాత్మక ఘటనలకు తావులేదంటూ జనసేనాని పవన్ కల్యాణ్ ఇచ్చిన సందేశం పట్ల మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హింసాత్మక ఘటనలకు తావులేదు'అఖండ విజయం సాధించిన పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. హింసాత్మక ఘటనలకు తావులేదని నిన్న మీరిచ్చిన సందేశం హర్షణీయం. మీ వ్యాఖ్యలకు భిన్నంగా ఒంగోలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చోటు చేసుకుంటున్న హింస, భౌతిక దాడులు, వేధింపులపై మీరు స్పందించాలి. శాసనసభ్యునిగా నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎటువంటి హింసాత్మక ఘటనలకు తావులేదు. ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదు'అంటూ మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ట్వీట్ చేశారు.

## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరబ్ కుమార్ నియామకం.!



## గన్నవరంలో చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు.!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 07:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12వ తేదీ ఉదయం 11.27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయే కూటమి ముఖ్యనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉన్నందున..ఎయిమ్స్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతం అనువుగా లేక పోవడంతో గన్నవరంలో మరో ప్రాంతాన్ని పరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సభావేదిక నిర్మాణం కోసం ఇప్పటికే 12 లారీలలో సామగ్రిని తీసుకొచ్చారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టి.డి.జనార్ధన్ తదితరులు సభా స్థలాన్ని పరిశీలించారు.

## జగన్ పై సంచలన
## ఆరోపణలు చేసిన కేతిరెడ్డి.!

ఆంధ్ర ప్రగతి ధర్మవరం జూన్ 07:
ఎన్నికల్లో అసలు ఓడిపోతామని ఊహించని వ్యక్తుల్లో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామరెడ్డి కూడా ఒకరు. ఆయన సోషల్ మీడియాలో చాలా పాపులర్. అలాంటి వ్యక్తి ఓటమి చెందారని తెలిసి చాలా మంది షాక్ కు గురవుతున్నారు.బీజేపీ నేత సత్యకుమార్ చేతిలో కేతిరెడ్డి ఓడిపోయారు. 9వ రౌండ్ వరకు 11 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్న కేతిరెడ్డి.. ఆ తర్వాత 3734 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశారు.తాజాగా ఆయన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రికి మధ్య చోటు చేసుకున్న విషయాలను బయట పెట్టారు. సీఎం చాంబర్ బయట చాలాసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలు పడిగాపులు కాయడం చూశానన్నారు.. సీఎంకు, లోపల ఎవడో కూర్చుని మాట్లాడుతుంటాడని.. బయట వేచిచూస్తున్న వాళ్లు తమ బాధను ఎవరితోనూ చెప్పుకోలేరన్నారు. ముఖ్యమంత్రికి, ప్రజాప్రతినిధులకు మధ్య సీఎంవో వాళ్లు ఓ గ్యాప్ ను సృష్టించారని.. దాంతో ప్రజాప్రతినిధులు సమస్యలను నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి లేకపోయిందన్నారు. ధర్మవరంలో ఓ ఫ్లై ఓవర్ భూసేకరణ కోసం 100 సార్లు సీఎంవో చుట్టూ తిరిగానన్నారు. ప్రజలకు సంబంధించిన పనుల కోసం మేం వాళ్ల వెంటపడి తిరగాల్సి వచ్చేదన్నారు. సీఎంవోకు



ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ వల్లే ఓడిపోయామని చెప్పను కానీ... ముఖ్యమంత్రితో ఎమ్మెల్యేల సంబంధాలను మాత్రం సీఎంవో వాళ్లు చెడగొట్టగలిగారని కేతిరెడ్డి అన్నారు. ఎన్నికల ఫలితాలను చూస్తుంటే బాధ కలుగుతుందని, అసలు అభ్యర్థి ఎవరో కూడా తెలియకుండా ఓటేశారన్నారు.సీఎం జగన్ ని కలవడానికి వెళ్లిన ఎమ్మెల్యేల పరిస్థితి దారుణంగా ఉండేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయన్ను ఊహల్లో ఉంచారని, ధనుంజయ్ రెడ్డి లాంటి చెత్త అధికారి సీఎం లా వ్యవహరించే వాడని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు.




## బూమ్ బూమ్ బీరు వాసుదేవ ఇంట్లో సోదాలు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్07:
ఆంధ్రప్రదేశ్ మందుబాబుల గొంతుల్లో దాదాపు విషం లాంటి 'బూమ్ బూమ్ బీరు' పోసి వేలాది మంది చనిపోవడానికి కారణమైన ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డి నివాసంలో సీఐడీ సోదాలు నిర్వహించింది.హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడాలోని ఆయన నివాసంలో శుక్రవారం ఉదయం నుంచి వివిధ పత్రాలను సీఐడీ పోలీసులు తనిఖీ చేస్తున్నారు. జగన్ పాలనలో మద్యం దోపిడీ పర్వం వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలోనే జరిగిందనే ఆరోపణలు వున్నాయి. వైసీపీ హయాంలో ఈయన హవా నడిపించారు. నూతన మద్య విధానం పేరుతో వైసీపీకి లాభం చేకూరే విధంగా భారీ స్థాయిలో 'బూమ్ బూమ్' లాంటి మద్యాన్ని సరఫరా చేశారని వాసుదేవరెడ్డి మీద ఫిర్యాదులు వున్నాయి. ఏపీ మద్యం దుకాణాల్లో జే బ్రాండ్ మద్యం అమ్మకాలు జరపడంలో వాసుదేవరెడ్డి కీలక వ్యక్తి.

# ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరబ్ కుమార్ నియామకం.!

ఆంధ్ర ప్రగతిఅమరావతి , జూన్ 07:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరబ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.నీరబ్ కుమార్ ప్రసాద్ ను సిఎస్ గా నియమిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టి సంఖ్య 1034 ద్వారా ఆదేశాలు జారీ చేసింది.ఆయన 1987 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. నీరబ్ చాలా చురుకైనా ఆఫీసర్ అని పేరు. ఆంధ్ర ప్రదేశ్ విభజన తర్వాత ప్రధాన కార్యదర్శి పోస్టు బాగా వార్తలెకెక్కింది. కొందరు ప్రధాన కార్యదర్శులు పదువుల్లో ఉండగా వార్తలకెక్కితే, మరికొందరు రిటైరయ్యాక వార్తలకెక్కారు. సాధారణంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శులు రావడం పోవడం చాలా నిశబ్దంగా జరిగేది. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన కార్యదర్శులు రాజకీయ చర్చనీయాంశం అవుతున్నారు. నీరబ్ టెన్యూర్ ఎలా ఉంటుందో చూడాలి.శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సిఎస్ చాంబరులో తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు, విజయవాడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశిస్సుల మధ్య నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరించిన పిదప ఆయన మాట్లాడుతూ ముందుగా సిఎస్ గా పనిచేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయనున్న ఎన్.చంద్రబాబు నాయుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.
సహచర కార్యదర్శులు,శాఖాధి పతులు,ఇతర అధికారులు,సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా పనిచేసి వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో మరింత సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను ముందంజలో నిలిపేందుకు తన సాయశక్తులా కృషి చేస్తానని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.
ఈకార్యక్రమంలో జిఏడి కార్యదర్శి సురేశ్ కుమార్,స్పెషల్ సిఎస్ లు గోపాల కృష్ణ ద్వివేది,రజత్ భార్గవ,కె.విజయానంద్,పిసిసిఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి,ముఖ్య కార్యదర్శులు కె.సునీత,ప్రవీణ్ ప్రకాశ్,ప్రద్యుమ్న,ఐటి కార్యదర్శి కె.శశిధర్,సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్, కార్యదర్శి,గనుల శాఖ కార్యదర్శి శ్రీధర్,పౌరసరఫరాలశాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్,హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్య నారాయణ,ఇఫ్ఎస్టి స్పెషల్ సెక్రటరి డా.చలపతి రావు,ఇంకా పలువురు ఉన్నతాధికారులు, ఇతరఅధికారులు,ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,సిఎస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సిఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో భారతి రెడ్డికి లింకు.?

## -జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి విజయవాడ జూన్ 07:
ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ రాక్షస పాలన అంతం అయ్యిందని, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ అసెంబ్లీలో కూడా అడుగుపెట్టే పరిస్థితి లేదని, ఒకవేళ అసెంబ్లీలో అడుగుపెడితే జగన్ కు చుక్కలు చూపిస్తామని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో జగన్ భార్య వైఎస్ భారతీ రెడ్డికి సంబంధాలు ఉన్నాయని, త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.జమ్మలమడుగు కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ నాయకుడు ఆదినారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత విజయవాడ వెళ్లారు. గురువారం విజయవాడలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతీ రెడ్డి మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో జగన్ భార్య భారతీ రెడ్డి పేరు ఉందని, ఆమె పేరు కూడా త్వరలో బయటకు వస్తుందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారయణ రెడ్డి ఆరోపించారు.మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసు కూడా వేగవంతం అవుతుందని, ఇంతకాలం సీఎం పదవిలో ఉంటూ కేసు విచారణ నుంచి తప్పించుకున్న జగన్ కు ఇక ముందు అలాంటి చాన్స్ లేదని ఆదినారాయణ రెడ్డి అన్నారు. ఇటీవల వైసీపీ పార్టీ నుంచి గెలుపొందిన కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరుతామని మమ్మల్ని అడుగుతున్నారని, అయితే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గురించి ఆలోచించి అలాంటి వారి గురించి బీజేపీ హైకమాండ్ ఆచితూచి ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు.
ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ నాయకుల అరాచకాలు తట్టుకున్న ప్రజలు ఇక ఓపికలేక ఆ పార్టీ నాయకులకు సినిమా చూపించారని, కూటమి నాయకులకు పట్టంకట్టారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చెప్పారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి ముద్దాయి అని, అతని మీద చట్టపరంగా అధికారులు చర్యలు తీసుకుంటారని, అతనికి కూడా త్వరలో సినిమా కనపడుతుందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో కంటే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం పెరిగిందని, అందుకే 8 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు విజయం సాధించారని ఆదినారాయణ రెడ్డి మీడియాకు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని, బీజేపీ, టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు కూడా ప్రజలకు న్యాయం చెయ్యడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారని, అందులో ఎలాంటి అనుమానం లేదని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయ రెడ్డి అన్నారు. ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ ప్రజలను టార్చర్ పెట్టి వారిని హింసించిన వైసీపీ నాయకులకు త్వరలో ప్రజలే తగినబుద్ధి చెబుతారని, ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్ ను కలవడమా.!

## -రెడ్లకు ఉన్న పేరును రోత పుట్టించిన జగన్మోహన్ రెడ్డి.
## -దాడులను ప్రోత్సహించడం టీడీపీ చరిత్రలోనే లేదు.
## -విజయవాడలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ జూన్ 07:
ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్మోహన్ రెడ్డి మాటల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది.రాష్ట్రం నాశనమైపోతోందంట, తెలుగుదేశం పార్టీ వాళ్లు దాడులు చేస్తున్నారంటప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే జగన్మోహన్ రెడ్డి అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను విధ్వంసాలతో అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చేశారు. కీలక శాఖలను మూత వేయడంతో పాటు వ్యవస్థలను సైతం నాశనం చేసేశారు. అంతా చేసి ఇప్పుడు మళ్లీ బీద ఏడుపులు ఏడుస్తుండటం విడ్డూరంగా ఉంది.
వైనాట్ 175 అని జగన్మోహన్ రెడ్డి బీరాలు పలుకుతుంటే ప్రజలు మాత్రం వైనాట్ 164 అంటూ మా కూటమిని గెలిపించి ఆయనకు బుద్ధి చెప్పారు.
ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు గవర్నర్ దగ్గరకు మేము వెళ్లాల్సిన సమయంలో వైసీపీ నేతలను పంపడం జగన్మోహన్ రెడ్డి రివర్స్ విధానంలో భాగమేమోమొన్నటి వరకు రాష్ట్రాన్ని సర్వనాశం చేసిన బ్యాచ్ గవర్నర్ ను కలవడమేంటి. కాపాడమని కోరడమేంటి వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎందరో అమాయకులను నరికి నరికి ఉసురు తీసేశారు.



మాస్క్ అడిగిన వైద్యుడు సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్.. ఇలా మందిని బలితీసుకున్నారో... లెక్కేలేదు. ఎంత మంది ఆస్తులను నాశనం చేశారో..అంతే లేదుపిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అరాచకాలు, దారుణాలు జగన్మోహన్ రెడ్డికి కనిపించలేదా తెలుగుదేశం పార్టీ నాయకత్వం చరిత్రలో ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదు, ప్రోత్సహించదు కూడా వైసీపీ పాలనలో ఆ నలుగురు రెడ్లు మంత్రులు, సలహాదారులుగా దోచుకుతినడమే పనిగా పెట్టుకుని రెడ్లకున్న గౌరవాన్ని పోగొట్టారు.
ఉండే రెడ్లు చాలక ఇప్పుడు పద్మనాభరెడ్డి అంటూ మరో పెద్దమనిషి వారికి తోడయ్యారు
ప్రజలు మమ్మల్ని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారు. వారి నమ్మకాలను నిలబెడుతూ జగన్మోహన్ రెడ్డి నాశనం చేసిన రాష్ట్రాన్ని ఎలా గాడిపెట్టాలో చూస్తున్నాంఆర్థికంగా రాష్ట్రం కుదేలైపోయింది. నరేంద్ర మోదీ సహకారంతో దానిని ఎలా చక్కదిద్దాలో ఆలోచిస్తున్నాం151 సీట్లతో గెలిచిన రాజశేఖర్ రెడ్డి కుమారుడు, యువకుడైన జగన్మోహన్ రెడ్డి ఎంతోకొంత ప్రజలకు మంచి చేస్తాడనుకున్నాం కానీ ఇంత రోత పుట్టించి, ఆ రెండు అక్షరాలను భ్రష్టు పట్టిస్తాడని ఊహించలేదు
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మా తాతలు వారసత్వంగా ఇచ్చిన పొలాల పాసుపుస్తకాలపై ఆయన ఫొటోలేందో. మా భూముల్లో వాళ్ల పేరుతో హద్దు రాళ్లు ఏమిటోఅధికారం వస్తుంటుంది..పోతుంటుంది...కానీ రాష్ట్రాన్ని ఇంతగా భ్రష్టు పుట్టించిన రెడ్డి మరొకరు లేరు

# ఫస్ట్ వికెట్ అవుట్.. రావెల రాజీనామా.!



ఆంధ్ర ప్రగతి గుంటూరు జూన్07: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి భారీ విజయం సాధించింది. ఈ నెల 12వ తేదీన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆ లోపే వైసీపీ నుంచి జంపింగ్స్ స్టార్ట్ అయ్యాయి.వైసీపీ ముఖ్యనేత రావెల కిశోర్ బాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతో సాధ్యం అవుతోందని ప్రకటించారు. దీంతో ఆయన టీడీపీలో చేరడం ఖాయం అని స్పష్టమవుతోంది.రావెల కిశోర్ బాబు బ్యూరోక్రాట్, పదవి వదిలి 2014 అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు హయాంలో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2019లో టీడీపీ ఓడిపోవడంతో వైసీపీలో చేరారు. తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఏపీ వ్యవహారాలను కొద్దిరోజులు చూశారు. అంతలో మళ్లీ వైసీపీకి వచ్చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. దాంతో పార్టీకి రావెల కిశోర్ బాబు రాజీనామా చేశారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు ముందే.. ఏపీలో భారీ మార్పులు.!

ఆంధ్ర ప్రగతిఅమరావతి జూన్ 07: ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరడానికి ముందే రాష్ట్రంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులై జవహర్‌రెడ్డి, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ సెలవుపై వెళ్లారు. గత ప్రభుత్వంలో నియమితులైన సలహాదారులందరినీ తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎన్నికల కోడ్‌కు ముందు 1800 టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు బ్రేకులు పడ్డాయి. గత ప్రభుత్వ అండదండలతో వివాదాస్పదంగా వ్యవహరించిన ఐపీఎస్ అధికారులు చంద్రబాబు కలవడానికి యత్నించారు. వారందరికీ నో ఎంట్రీ అని పోలీసులు అడ్డుకున్నారు. ఇలా కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి ముందే ఏపీలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డిపై మొదటి నుంచీ విమర్శలున్నాయి. మొన్నటి ఎన్నికల సమయంలోనూ ఆయన అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించారని విపక్ష టీడీపీ, జనసేన విమర్శించాయి. గత ప్రభుత్వ హయాంలో సీఎం వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. దీనికితోడు కొత్త ప్రభుత్వ ఏర్పాటునకు సంబంధించి అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారన్న విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సెలవుపై వెళ్లాలని ఆదేశాలు జారీ అయినట్టు భావిస్తున్నారు. ఏపీలో కూటమి అఖండ విజయం సాధించిన తర్వాత జహహర్‌రెడ్డి చంద్రబాబును కలిశారు. రెండు రోజుల్లోనే సెలవుపై వెళ్లడం వెనుక గత ప్రభుత్వ హయాంలో ఆయన వ్యవహారశైలే అంటున్నారు. ఆయన స్థానంలో కొత్త సీఎస్‌ను నియమిస్తారని సమాచారం. ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ కూడా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు.గత ప్రభుత్వంలో నియమితులైన సలహాదారులలో నిన్నటివరకు కొంత మంది రాజీనామాలు చేశారు. ఇంకా పదవుల్లో కొనసాగుతున్న వారిని కూడా తక్షణమే పదవుల నుంచి తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రానున్న ఒకటి రెండు రోజుల్లో మరికొన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.కాబోయే సీఎం చంద్రబాబును కలవడానికి ప్రయత్నించిన వివాదాస్పద ఐపీఎస్ అధికారులను పోలీసులు అడ్డుకున్నారు. మర్యాదపూర్వ భేటీ అని చెప్పినా అనుమతి నిరాకరించారు. చంద్రబాబును కలిసేందుకు యత్నించిన వారిలో సీఐడీ చీఫ్ సంజయ్‌ని కరకట్ట వద్దనే ఆయన కారును ఆపి వెనక్కి పంపారు. బాబు అక్రమ కేసుల నమోదులో సంజయ్ కీలకంగా వ్యవహరించారనే విమర్శలున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడగానే విదేశాలకు వెళ్లిపోవడానికి సెలవు పెట్టారు. అయితే అదీ కూడా రద్దయినట్టు తెలుస్తోంది.ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు గురువారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు ఇంటివద్దకు చేరుకున్నారు. చంద్రబాబును కలిసేందుకు ఆయనకు అనుమతి లభించలేదు. ఎన్నికల విధుల్లో అవకతవలకు పాల్పడ్డారని కేంద్ర ఎన్నికల సంఘం ఆయనను విధుల్లోంచి తప్పించిన విషయం విదితమే. గత ప్రభుత్వ హయాంలో వీళ్లు తమ అధికార పరిధికి మించి, జగన్ పట్ల స్వామి భక్తి ప్రదర్శించడానికి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు నివాసానికి వెళ్లే మార్గంలో ప్రధాన గేటు వద్దే కానిస్టేబుళ్లు పీఎస్ఆర్ కారును ఆపారు. లోపలికి అనుమతి లేదని స్పష్టం చేయడంతో చేసేదేమీ లేక ఆయన వెనుదిరిగారు.మరో సీనియర్ ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డి చంద్రబాబును కలవడానికి ఫోన్‌లో అధికారులను అనుమతి కోరాగా కుదరదని చెప్పారని తెలిసింది. నంద్యాలలో చంద్రబాను అరెస్టు చేసే సమయంలో రాఘురామిరెడ్డి కీలకం వ్యహరించారు. ఎన్నికల సమయంలో వైసీపీకి విధేయుడుగా ఉన్నారని ఈసీ ఆయనపై వేటు వేసింది. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఈ పరిస్థితే ఎదురైంది. గత ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. చంద్రబాబును కలిసేందుకు వెళ్లగా అనుమతి లేదని గేటు వద్దే పోలీసులు ఆయన కారును ఆపారు. దీంతో చేసేది ఏమీ లేక వేణుగోపాల్ రెడ్డి వెనుదిరిగారు.
రాష్ట్రంలో టీచర్ల బదిలీలపై ఎన్నికల కోడ్ కు ముందు ఇచ్చిన ఉత్తర్వులనూ నిలిపివేశారు. ఎలాంటి బదిలీలు చేపట్టవదని డీఈవోలను ఆదేశించారు. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ ఎస్. సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలకు ముందు 1800 మంది టీచర్లను బదిలీ చేయాలని వైసీపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. సీఎం పేషీలో కొందరు అధికారుల ఒత్తిడి మేరకు పైరవీలు, సిఫార్సులతో బదిలీలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ఫరూక్ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

-ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తాం.
-ఫరూక్ విజయం ప్రజలకు అంకితం.
-నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతిని నంద్యాల జూన్ 07:
నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించినందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మరియు అభిమానులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయం ప్రజలకు అంకితం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన జనసేన నాయకులకు, జనసైనికులకు , బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల ప్రజలు ఈ విజయాన్ని ఇచ్చినందుకు అందరికీ ఎంతో రుణపడి ఉంటానని ప్రజల కష్టాలు తీర్చే నాయకుడులా పనిచేస్తామన్నారు. ఈరోజు నుంచి నంద్యాల నియోజకవర్గ సమస్యలపై దృష్టి సాధించి వాటిని తీర్చే విధంగా పనిచేస్తామన్నారు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను గెలిపించిన పిఠాపురం ప్రజలకు నంద్యాల జనసేన పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నంద్యాల టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్ కి, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి గెలుపుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆయుష్ యోగా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఫరూక్ కు ఘన సన్మానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:
ఆయుష్ యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్ యోగ గురువు ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో టిడిపి నాయకులు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ ఎలిశెట్టి హరినాథ్, న్యాయవాది అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ.. ఎటువంటి భేషజాలకు పోకుండా సాదా సీదాగా ఉండే వ్యక్తి ఫరూక్ అని, ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినా ఒక మామూలు నాయకుడిలాగే ఉండడం ఆయనకే చెల్లిందన్నారు. ఆయన తన సొంత ఆస్తులను నంద్యాల అభివృద్ధికి ఇవ్వడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఫరూక్ మంత్రిగా ఎదిగి నంద్యాల అభివృద్ధికి కృషి చేస్తూ, తన పదవికి మరింత వన్నె తేవాలని కోరారు. అలాగే ఈనెల 21న యోగా డే సందర్భంగా ఆయుష్ యోగ కేంద్రాన్ని సందర్శించాలని కోరారు. ఎమ్మెల్యే ఫరూక్ మాట్లాడుతూ తనకు మద్దతిచ్చిన ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ లకు ధన్యవాదాలు తెలుపుతూ నంద్యాల ప్రజల సహకారం మరువలేనిదని, ప్రజలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అలాగే తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, తన సేవలను వినియోగించుకోవాలని ఫరూక్ కోరారు. అనంతరం ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ఆధ్వర్యంలో యోగ సభ్యులు ఫరూక్ ను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గురూజీ సతీమణి సులోచన, యోగా సభ్యులు వసుమతి, నాగరాజు, ఆంజనేయులు, శీను, రాము, టీచర్ జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు యంపీ బస్తిపాటి నాగరాజు కి కేంద్రమంత్రి పదవి కేటాయించాలి

-రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్.



ఆంధ్ర ప్రగతికర్నూలు జూన్ 07: రాష్ట్ర వ్యాప్తంగావున్న కురువ సామాజిక వర్గాన్ని గుర్తించి కర్నూలు జిల్లాలో కురువ సామాజిక వర్గానికి రాజకీయ అవకాశాలను కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సామాజికవర్గ సమీకరణలో భాగంగా రాజకీయంగా వెనుకబడిన కురువ సామాజిక వర్గానికి చెందిన కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి (పంచలింగాల)నాగరాజు కి కేంద్రమంత్రి పదవులలో అవకాశం కల్పించాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,మదాసి,మదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న మదాసి కురువ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి కార్యాలయంలో వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కర్నూలు జిల్లాలో రాజకీయంగా అణగారిన సామాజిక వర్గమైన కురువలను గుర్తించి కర్నూలు యంపీ స్థానాన్ని కేటాయించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కురువలకు మరోసారి రాజకీయ భవిష్యత్తును ఇచ్చారని,బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీకి అని మరోసారి రుజువు చేసారన్నారు. తెలుగుదేశం పార్టీ కురువ సామాజిక వర్గానికి ఇచ్చిన అవకాశాన్ని, నమ్మకాన్ని కురువలు వమ్ముచేయలేదని జిల్లాలోని కురువలు సాటీ సోదర సామాజిక వర్గాలను,కులాలను కలుపుకుని వారి సంపూర్ణ సహకారంతో లక్షా పదకొండువేలకు పైగా మెజారిటీతో తెలుగుదేశం పార్టీ కర్నూలు యంపీ స్థానంలో బస్తిపాటి నాగరాజు గారిని గెలిపించుకోగలిగారని అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకీ కేంద్రంలో సైతం ప్రాధానపాత్ర పోషించే అవకాశం ఉన్నందున దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కురువ సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్త,సౌమ్యుడు, ప్రజానాయకుడు, అత్యంత సామాన్యుడైన కర్నూలు యంపీ బస్తిపాటి (పంచలింగాల) నాగరాజు గారికి కేంద్రమంత్రి పదవులలో అవకాశం కల్పించి ఆశీర్వదించాలని వారు కోరారు.

# నంద్యాల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:
నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనూ మరియు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయదుంబిధిని మోగించిన సందర్భంగా మరియు మూడోసారి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సందర్భంలో బిజెపిపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి,స్వీట్స్ పంచి,సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కసిటి కృష్ణమూర్తి స్వామి రెడ్డి బాలముని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు స్వాతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అరుణ, ఉపేంద్ర రెడ్డి,లక్ష్మీరెడ్డి ఇనుగురు రమేష్ బాబు,గాండ్ల ఈశ్వర్, సాయి, నాగమద్దిలేటి, మోహన్ రెడ్డి,రామ్ సుబ్బారెడ్డి, గురుబ్రహ్మం, చల్ల మధు,,భరత్ షణ్ముఖ, శివయ్య, లక్ష్మీనరసింహ, శ్రీనాథ్,సుబ్బారావు, మల్లేశ్వర్ గౌడ్ నాగేంద్రబాబు, ప్రశాంత్,కేదార్నాథ్ సాయి మనోజ్,సుభాష్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది పాల్గొనడం.

# జూన్ 10 న సిద్దేశ్వరం అలుగు 8 వ వార్షికోత్సవం

## -విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:
రాయలసీమ కరువు పరిష్కారానికి, శ్రీశైలం ప్రాజెక్టు జీవిత కాలం పెరగడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు.
గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో సిద్దేశ్వరం అలుగు 8 వ వార్షికోత్సవ కరపత్రాలను సమితి కార్యవర్గ సభ్యులు విడుదల చేసారు.
ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ...
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం రాయలసీమ అభివృద్ధికి అనేక హక్కులను కల్పించినప్పటికీ ఈ హక్కులను అమలు పరచడం అటుంచి, గతంలో ఉన్న నీటి హక్కులను కూడా పాలకులు విస్మరించి రాయలసీమకు ద్రోహం చేస్తున్న నేపథ్యంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వేలాది మంది రైతులతో మే 31 2016 న రాయలసీమ ప్రజా సంఘాలు నిర్వహించాయని ఆయన గుర్తు చేసారు.
ఈ చారిత్రాత్మక రాయలసీమ ఉద్యమ నేపథ్యంలో పాలకులు రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు రాయలసీమ అంశాలను తమతమ మ్యానిఫెస్టోలలో ప్రకటించాయి. కానీ పాలకులు 10 సంవత్సరాలుగా ప్రకటనలతో, కంటి తుడుపు చర్యలతో రాయలసీమను మోసం చేశారు. దీనితో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పురోగతి సాధించకపోగా, సాగునీటి నిర్మాణాలు శిధిల నిర్మాణాలుగా నేడు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మన సాగునీటి హక్కులకు కేంద్రం అక్టోబర్ 2023లో తీసుకొచ్చిన గజట్ నోటిఫికేషన్తో గండి కొడుతున్నా, పాలక ప్రతిపక్షాలు నోరు మెదపక రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు హక్కుగా ఉన్న నీటిని కూడా పొందకుండా ఉండే పరిస్థితిని కలగజేస్తున్నాయని విమర్శించారు.

### సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 8 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాన డిమాండ్లు.



1.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 41 శాతం భూభాగం ఉన్న రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో 41 శాతం నిధులు కేటాయించడంతో పాటు, రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ప్రాంతంతో సమానంగా రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో మరో 20 శాతం నిధులను అదనంగా కేటాయించాలి. 2. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలిగొండ సాగు నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలి. విభజన చట్టం ప్రకారం దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టెల్పాండ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి, తద్వారా ఆదా అయిన కృష్ణా జలాలను పై ప్రాజెక్టులకు అందించాలి. 3. రాయలసీమలో చట్టబద్ధమైన నీటి హక్కులను పరిరక్షిస్తూ, వాటి సంపూర్ణ వినియోగానికీ ప్రాజెక్టుల సక్రమ నిర్వహణకు కావలసిన గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. 4. రాయలసీమ ప్రత్యేక ఇరిగేషన్ కమీషన్ ఏర్పాటు చేయాలి. 5. కల్వకుర్తి- నంద్యాల హైవేలో భాగంగా కృష్ణా నది పై నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జ బదులు "రోడ్ - కం - అలుగు" నిర్మించేటట్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని నూతన ప్రభుత్వం ఒప్పించాలి. 6. పాలనా వికేంద్రీకరణలో భాగంగా చేపట్టాల్సిన హైకోర్టు, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం, సీడ్ హబ్ (ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ, విత్తన ధృవీకరణ కేంద్ర ప్రధాన కార్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయం రాయలసీమలో ఏర్పాటు), హార్టికల్చర్ హబ్ (హార్టీకల్చర్ కమీషనరేట్, ఉద్యానవన విశ్వవిద్యాలయం, హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రం, హార్టీకల్చర్ మార్కెటింగ్, నిలువ గిడ్డంగులు, రవాణా తదితర మౌళిక సదుపాయాల ఏర్పాటు) అనేక రాష్ట్ర స్థాయి కార్యాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాలను రాయలసీమలో ఏర్పాటు చేయాలి. 7. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ, గుంతకల్ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, అనంతపూర్ లో ఎయిమ్స్, చిత్తూరు జిల్లాలో బీహెచ్ఈఎల్ తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో సాధించాలి. రాయలసీమ సమాజం ఇప్పుడు మేలుకోకపోతే రాయలసీమ భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది. రాయలసీమ త్రాగునీటి అవసరాలకు, సాగునీటి అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. దీనితో భావితరాలు రాయలసీమలో నివసించడానికి, యువతకు ఉద్యోగాలకు, మొత్తం మీద రాయలసీమ భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ నేపథ్యంలో జూన్ 10, 2024 న చేపడుతున్న సిద్దేశ్వరం అలుగు 8 వ వార్షికోత్సవంలో పెద్ద ఎత్తులో విద్యార్థులు, యువత, రైతులు కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, వివిధ వృత్తుల నిపుణులు, ప్రజలు పాల్గొని రాయలసీమ ఉజ్వల భవిష్యత్తుకు పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, రాఘవేంద్ర గౌడ్, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






# కమ్ముకున్న కారు మబ్బులు

**ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 07:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. శుక్రవారం మృగశిర కార్తి ప్రారంభం అవడంతో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా నల్లటి కారుమబ్బులతో చీకటి వాతావరణం నెలకొంది. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆకాశంలో కారు మబ్బులు అలుముకుని చిరుజల్లులు కురుస్తున్నాయి. దీంతో ప్రజలంతా ఇళ్ళల్లోనుంచి బయటికి వచ్చి చల్లటి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. కొద్ది నిమిషాల పాటు చోటుచేసుకున్న ఘటన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వాతావరణంలో మార్పు కారణంగా రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి.

## మునిసిపల్ ఆస్తులను కబ్జాలు చేస్తున్న పట్టి పట్టనట్టు వ్యవహారిస్తున్న అధికారులు.

-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ.

-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:**
నంద్యాల పట్టణానికి చెందిన హౌసింగ్ బోర్డు కాలనీ యందున్న సర్వే నెంబర్ 2313/1 లో వున్నా భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్నారని గతంలో ప్రముఖ పేపర్ టీవి ఛానల్లో ప్రచురించిన అలాగే మేము సమాచార హక్కు చట్టం యాక్టు క్రింద అడిగిన మా కార్యాలయం నందు మీరడిగిన సమాచారం లేదని సమాధానం ఇవ్వడం సరైనది కాదని అసలు మునిసిపల్ కార్యాలయం నందు మునిసిపల్ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అధికారులకైనా అవగాహనా వుందా అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఏద్దేవా చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఎలక్షన్స్ లో గెలుపొందిన నాయకులు భూములు ఆక్రమిస్తే తాటతీస్తామంటున్నారు. ప్రమాణ స్వీకారం అయినా తరువాత వీటిపైన ఎంత వరకు న్యాయం చేస్తారో వేచివుంటామని లేని తరుణం లో భవిష్యత్తు లో సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో వాటి స్థానం లో పేదలకు ఆ స్థలాలను పంచుతామని పై నాయకుడు అధికారులను హెచ్చరించారు.

# ఎన్ఎండి ఫరూక్ ను సత్కరించిన నంద్యాల ఐఎంఏ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:
నంద్యాల శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను ఐఎంఏ నంద్యాల సభ్యులు శాలువా, గజ మాల, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ గుఱ్రాల రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వైద్యుల విభాగం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ సాయి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఖలీల్ సొహెల్ ,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శరత్ కుమార్,డాక్టర్ భార్గవర్ధన రెడ్డి, డాక్టర్ నీలా ప్రసాద్, డాక్టర్ గెలివి సిద్ధార్థ, డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మదా, డాక్టర్ షబ్నం, డాక్టర్ హరిత, డాక్టర్ శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు



మంచి నైపుణ్యంతో వైద్యాన్ని అందిస్తున్నారని, సేవాభావం కలిగి ఉన్నారని అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ వైద్య సమావేశాల కోసం, ఆరోగ్య శిబిరాల నిర్వహణ కోసం భవనాన్ని కట్టడానికి స్థలం కేటాయించమని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఫరూక్ స్పందిస్తూ అధికారులతో చర్చించి స్థలం కేటాయించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## తాటి రెడ్డి తులసి రెడ్డి గారిని సన్మానించిన డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07:
నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ని గెలిపించడంలో అన్ని తానైఅన్ని వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి, మండుటెండలను కూడా లెక్కచేయకుండా ప్రచారాల లో అత్యధిక మెజార్టీతో గెలిపించి తనను నమ్ముకున్న వారికి నేనున్నానంటూ మనోధైర్యాన్నిస్తూ ముందుకు సాగుతున్న పెద్దలు ప్రముఖ న్యాయవాది వికలాంగుల శ్రేయోభిలాషి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి కిడిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో వికలాంగులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, నాయకులు ఎల్లయ్య, కిరణ్ కుమార్, జహీరుద్దీన్ , ఖాదర్ బాషా ,. యూసుఫ్, నబి రసూల్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల పక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు


: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 07: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా,శాంతియుతంగా, విజయవంతంగా ముగిసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఏర్పాటైన జిల్లా అయినప్పటికీ, తగినంత సమర్థవంత సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, గత అనుభవం లేకపోయినా సరే సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను విజయవంతంగా ముగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల సజావు నిర్వహణకు సహకరించిన ప్రజలు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఫిబ్రవరి మాసం నుండి మరీ ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 వ తేదీ నుండి జూన్ 4 న ఓట్ల లెక్కిపు ప్రక్రియ పూర్తయ్యే



వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిబ్బంది, అధికారులు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగించామన్నారు.ప్రజాస్వామ్య పండుగను జిల్లాలో ఎంతో విజయవంతంగా నిర్వహించడంతో పాయి ఎటు వంటి విమర్శలకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం అవిరళ కృషిచేసిందని అభినందించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహంచడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రామోజీ రావు అస్తమయం



ఆంధ్ర ప్రగతి **జూన్ 7:**
తెలుగు మీడియా మొఘల్‌గా పేరుపొందిన ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు కన్నుమూశారు. 88 ఏళ్ల ఆయన వయసు రీత్యా తీవ్ర అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నానక్ గూడలోని స్టార్ ఆసుపత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై వైద్య చికిత్స పొందుతూనే ఆయన తుది శ్వాస విడిచారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో పరీక్షించిన వైద్యులు స్టెంట్ అమర్చారు. స్టెంట్ వేసిన తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితి కొంచెం క్రిటికల్‌గా మారడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఇక 88 ఏళ్ల రామోజీరావు గత కొంతకాలంగా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గతంలో కూడా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందారు.
కాగా, రామోజీరావు మీడియాతోపాటు అనేక వ్యాపారాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈనాడు సంస్థలు, రామోజీ ఫిల్మ్ సిటీ, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపార సామ్రాజ్యాన్ని రామోజీరావు నడిపిస్తున్నారు. తెలుగు మీడియాలో ప్రధానమైన ఈనాడు సంస్థ ఆయన ఆధ్వర్యంలోనే కొనసాగుతున్న విషయం విదితమే.

## నారా లోకేశ్ ను కలిసిన సినీ, రాజకీయ ప్రముఖులు

ఆంధ్ర ప్రగతి **జూన్ 7:**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, బీజేపీ నేతలు, సినీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారీ మెజారిటీలతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లోకేశ్ అభినందించారు. సినీ రంగం నుంచి లోకేశ్ ను కలిసిన వారిలో నిర్మాత బండ్ల గణేష్, హీరో నిఖిల్ తదితరులు ఉన్నారు. వారు లోకేశ్ ని కలిసి అభినందనలు తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఈ రోజు సుమారు 2 వేల మంది కార్యకర్తలను కలిసిన లోకేశ్ అందరితో ఫోటోలు దిగారు. మంగళగిరి నియోజవకర్గంలో గత ఎన్నికల్లో ఓటమిపాలైన నారా లోకేశ్, ఈసారి 91 వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. లోకేశ్ కు ఏపీ మంత్రివర్గంలో స్థానం ఖాయమైన సంగతి తెలిసిందే.